# సంక్రాంతి శుభోదయం

బి. యస్. లక్ష్మి

"పాలకడలి శయనరారా
నేపిలువగా నే ॥పాల॥"

సుదూరంగా కోలీగవ్వలు తంబురతో పాటు శ్రుతికల్పుతూ 'సాతాని జియ్యరు' కంఠము ఆ సంక్రాంతి చలిని చీలుస్తూ మెల్లగా శ్యామల చెవిని తాకి దూర దూరంగా సాగిపోయింది. మళ్ళీ అంతలోనే "అంబపలుకు-జగదంబపలుకు" బుడబుక్కలవాడి ఢమరుకధ్వని, దూరాన గుడిలో ప్రభాత సేవకు ఉపక్రమిస్తున్నందుకు గురుగా భూపాలరాగం ఆలాపించేసన్నాయి మేళం. ఈ సంరంభముతో హేమంతరమణి తనమంచుముసుగును కొంతతొలగించినట్లే కనుపించింది. అప్పుడే ఆ చుట్టుపట్ల చాలా యిళ్ళల్లో జనం మేల్కొన్న సవ్వడి వినిపిస్తోంది.

నెమ్మదిగా బరువుగా కనులువిచ్చింది శ్యామల. అలా విచ్చుతూన్న ఆమెముఖాన్ని బంగారు కాంతుల్ని ధిక్కరించే సోయగంతో అప్పుడే రేకులు విచ్చుతూన్న గుమ్మడిపూవుతో పోలుస్తాడు శేఖర్. అటువంటి సమయాలలోనే "శ్యామా నీ కెవరు పెట్టారో కానీ ఈ పేరు, హేమా అని పెట్టాల్సింది" అంటూంటాడు.

బయట అంతులేని సంక్రాంతి సంరంభము. తన ఈ గదిలోపల ముసుగుపెట్టుకు పడుకోటము మనస్కరించలేదు శ్యామలకు. ఈ సంక్రాంతి పేరు చెప్పి ఒక్క రోజు కూడా తెల్లవారుజాముని లేవలేదు తను. అమ్మగారలు ఏ పని ముట్టనివ్వరు తనను. ఆయనగారు సరేసరి "మంచు ఎంతటివాళ్ళనూ పడగొడుతుంది. అందులో ఈ టైములోనా? ఏమన్నా అంటే నీకు కోపమొస్తుంది కానీ, శ్యామలా ఆరోగ్యమంటే నీకు బొత్తిగా లక్ష్యంలేదు" అంటూ గొడవ చేస్తారు. మొన్నటికి మొన్న అమ్మా నాన్నగారూ తనని పుట్టింటికి తీసుకువెళ్ళేందుకు వచ్చినప్పుడు కూడా ఇదేమాట. పల్లెటూరంటె తనకు భయమట. డాక్టరు సహాయమేనా వుండదుట. ఇక్కడవుండి తను జాగ్రత్తగా చూస్తున్నారు కనుక కానీ శ్యామల తనబాగు తను తెలుసుకోలేని మనిషి. అల్లుంటివాన్ని ఒంటరిగా పుట్టింటికి పంపించటము తనకు ఇష్టములేదు అన్నారు. ఒంటరిగా కాకపోతే పురిటికి అంతా జంటగా పోతున్నారా యేం? నారథసారం కాకపోతేను. సన్నగా నవ్వుకుంది శ్యామల.

పుట్టినప్పటినుంచి ఈయనే అంగరక్షలు పెడుతున్నట్లు మాట్లాడుతాడేమిటి? మా పిల్ల బాగు మాకు తెలియదా? పల్లెటూళ్ళల్లో ఎవరూ పురుళ్ళుపోసుకోటము లేదా? అని చాటుగా గొణుక్కుంది.

అల్లుని మాటలకు నాన్నగారు ముసిముసి నవ్వులు నవ్వుకుని పురిటికి అమ్మను దిగవిడిచి వెళ్ళిపోయారు. ఏమైనా సంక్రాంతి నెలంతా గడిచేపోయింది. ఇవేళతో ఆఖరేనాయిరి.

ఇవేళైనా ఒక ముగ్గువేసివస్తే బాగుండును. లేవబోయింది శ్యామల. ఆమె తనూలతని చుట్టివుంచిన శేఖర్ బాహువల్లరి ఆమె ప్రయత్నాన్ని వారించింది. అప్పుడు జ్ఞప్తికి వచ్చింది ఆమెకు తను రాత్రి శేఖర్ ప్రక్కమీదే పడున్నట్లు. ఎదురుగా తెల్లటి దుప్పటి పరచి నలగని ప్రక్క శ్యామలని వెక్కిరించింది. పూర్ణగర్భిణి అయిన తను ఒక శయ్యమీద పడుండటము మంచిది కాదని



హరిదాసు

కనిపించేది వెళ్ళేనని వెంటనే తాతయ్య అందుకునేవాడు.

"అదేమిటె ప్రొద్దున్నే వచ్చిన హరిదాసును వెళ్ళమంటున్నావు. బుడబుక్కలవాడిలా జోస్యం చెప్పలేదనేగా నీకోపం. ఏమైనా కపటంనుంచి నీ హరిదాసు సంకీర్తన మాకని బుడబుక్కలవాడిలా జోస్యం మొదలెట్టబోతే మా అమ్మాయిలాంటి పిల్లలు గింజరల్చరు' అనేవాడు. హరిదాసుకివ్వగా నవ్వుకునేవాడు. తాతయ్య మాటల్లో నిజమున్నా తనమాత్రం ఒప్పుకునేది కాదు. ఈ తాతయ్య ఎప్పుడూ ఇంతే. తనకుమాత్రం సంతర్పన వేళకు అయిపోవాలి. ఇవతలి వాళ్ళు ఏపని వాపరి అసమానం ఏదో పని పురమాయిస్తాడు అనుకునేది.

అప్పుడే తెల్లవారిపోయింది తీర్థంలోంచి కూడా వచ్చేసింది. మామయ్యగారి ఇంటి ఈ పాటికి గొబ్బిళ్ళు పెట్టేవుంటుంది. తనకే ఆలస్యమైపోయింది అనుకుంటే తాతయ్య సంతర్పణ గంట కూడా వినపడుతోంది. ఇవాళకూడా తాతయ్య తనని ఓడించాడన్నమాట. ఏరోజుకారోజు ఒకటే కంగారుపడి పోయేది తను.

అసలు తాతయ్యకి, తనకు, మామయ్యగారి శాంతకు రోజూ పోటీ అల్లాటిది. ముగ్గురూ ఎవరికివారే తెల్లవారకుండా తనేముందు కావాలని తపత్రయపడేవారు. ఒకోనాడు తాతయ్య కన్న వెనుక లేచేది తను. అప్పుడే బాలభోగం ఆరగించి తృప్తిగా 'చేవు' మని తేనుస్తూ వచ్చే తాతయ్య "ఇంకా కాలేదుటే పిల్లా నీపని" అనేవాడు. తనది కనుక అయిందయితే గబగబా శాంత వాళ్ళింటికి వెళ్ళి దానిచేత పుజ పూర్తిచేయించి ఫలహారానికి తన యింటికి తీసుకువచ్చేది. అమ్మ పెట్టిన ఫలహారాలు చప్పరిస్తూ, తింటూ ఆ ఏడు గొబ్బి దండలు ఎన్ని గుచ్చాల్సింది, అంగణంలో ఎన్నిసార్లు సంది గొబ్బిళ్ళు పెట్టబోయేది, ఎవరి అక్క-బావా పండక్కి వస్తారో, లెక్క వేసుకుంటూ గంటలు దొర్లించేవాళ్ళు. ఇంత స్వల్ప విషయాలు కూడా ఆరోజుల్లో పెద్దగా కనిపించేవేమో! తిప్పి తిప్పి వాటినే ఎన్నాళ్ళు మాట్లాడినా విసుగనిపించేది కాదు ఆరోజుల్లో.

అందుకేనేమో బాల్యమంతే సుఖశాంతుల నిచ్చేది జీవితంలో మరో దశ వుండదంటారు చాలామంది. తనకు మాత్రం అలా అనిపించదు. అనుభూతులు వేరవచ్చు కాని, యౌవనదశ మాత్రం మాధుర్యం వెలార్చటంలో తీసిపోతుందా? దాంపత్య జీవితంలో తృప్తి కళ్ళలో తొంగిచూస్తూండగా భర్తకేసి క్రీగంట చూస్తూ అనుకుంది శ్యామల, మళ్ళీ అంతలోనే ముసురుకొచ్చే తలపుల పల్కరింతలో పడిపోయింది.

ఆ ఏడు సంక్రాంతికి వచ్చిన బావ తను



ప్రాంగణంలో రంగవల్లి

చిత్రం: డి. ఎస్. భాస్కరరావు, విశాఖపట్టణం.

కొండలా తనని చూడగానే "ఓ మరదలుపిల్లా! ఈ ఏడు గొబ్బెమ్మల్ని చాలా జోరుగా పెట్టినట్లున్నావు. మా తమ్ముడి కోసం చేసే "తపస్సు" పరిణతి చెందుతున్నట్టు మాట. పాపం మా తమ్ముడెక్కడున్నాడో. నేనేనా వెతికి పట్టుకొస్తాలే" అన్నాడు. తను సిగ్గుతో ఒదిగి పరుగెడుతూ పోబోతూంటే, శ్యామల "యింకా చిన్నపిల్లేనను కున్నావేమిటి? మీ వేళాకోళాలకి" అంది అక్కయ్య.

"నేనన్నదీ అదేనోయ్. అందుకే తెరచాటువాడని ముందుగా తీసుకురావాలన్నది" అన్నాడు బావ.

"మా పందాని పెళ్ళికోసం మహా తాపత్రయ పడుతున్నట్లుందే. మాటలకేముంది తీసుకు

"ఇదిగో నా సంగతి నీకింకా తెలియదల్లే వుంది వచ్చే సంక్రాంతికి అతగాణ్ణి ముందుగా తీసుకు రాకపోతే చూసుకో. ఇక ఖాయం" పంతాలు పోతూ హుషారుగా అక్క బుగ్గమీద చిటికె వేశాడు బావ.

అంతదాకా తలుపు చాటున నిల్చొని వాళ్ళ సంభాషణ వింటున్న తను అమ్మ పిలవటంతో లోనికి పోయింది. తన పెళ్ళి విషయం అట్లా ఆ సంక్రాంతి శుభోదయాన పెద్దల దృష్టిలోకొచ్చింది.

గడచిన సంవత్సరం తిరిగి సంక్రాంతి వచ్చింది. ఆలోగా నాన్నగారు కొన్ని సంబంధాలు విచారించటము, కుదరక పోవటము జరిగింది. బావ ఆసారి ముందుగా రాకుండా భోగినాటి రాత్రి వచ్చాడు. తను అప్పటికే